నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం | ఏప్రిల్ 25, 2024 | www.navatelangana.com

మహిళల భాగస్వామ్యాన్ని సైన్స్ దిశగా కొనసాగాలి



నవతెలంగాణ-సదాశివనగర్

మహిళల భాగస్వామ్యాన్ని సైన్స్ దిశగా కొనసాగాలని పలువురు అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్కల్) కామారెడ్డి ఆన్‌లైన్‌లో పాల్గొనే 30 డిగ్రీ కళాశాలలలో ఒకటి. కళాశాలకు చెందిన ఎంపీసీ గ్రూప్ నుంచి అమూల్య అనే విద్యార్థిని నెట్‌వర్కింగ్ కాంపిటీషన్‌లో ఎంపికైంది. ఇందుకు గాను బుధవారం అమూల్యను ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాధిక, కార్యక్రమం సమన్వయ కర్తలు డాక్టర్ ఉజ్మాసుల్తానా, డాక్టర్ కీర్తి, అధ్యాపక బృందం అభినందించింది.

చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-ఎడపల్లి

చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దెగామా భూమవ్వ (65) ఆమె పెద్దకోడలుతో గొడవ జరగడంతో బుధవారం మధ్యాహ్నం భూమవ్వ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. కొడుకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వంశీకృష్ణరెడ్డి తెలిపారు.

ఫిర్యాదులు, సూచనల కోసం పరిశీలకులను సంప్రదించవచ్చు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సాధారణ పరిశీలకులుగా ఎలిస్ వజ్ ఆర్, ఐ.ఏ.ఎస్ (2005 బ్యాచ్) వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయదలచిన వారు జనరల్ అబ్జర్వర్‌ను సెల్ నెంబర్ 8985340522 ద్వారా సంప్రదించవచ్చని, నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి 11 గంటల మధ్యన నేరుగా కలిసి ఫిర్యాదులు, సూచనలు అందజేయవచ్చని సూచించారు. అదేవిధంగా, వ్యయ పరిశీలకులుగా డీ.ఎం.నెమ్మీ, ఐ.ఆర్.ఎస్ (2015 బ్యాచ్) వ్యవహరిస్తున్నారని, సెల్ నెంబర్ 8985341588 ద్వారా అబ్జర్వర్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. వ్యయ పరిశీలకులను నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ సాయంత్రం 5.00 నుంచి 6 గంటల మధ్యన నేరుగా కూడా కలిసి ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అబ్జర్వర్లు పార్లమెంటు నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని, సెలవు దినాలలో మినహాయించి మిగతా అన్ని రోజులలో నిర్ణీత సమయాలలో పరిశీలకులను సంప్రదించవచ్చని అన్నారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్

ఎన్నికల పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ..

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రానికి చేరుకున్న నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్‌ను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్ ఇతర జిల్లా అధికారులు బుధవారం ఉదయం నిజామాబాద్ రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో కలిసి పూలబోకేలు అందించి స్వాగతం పలికారు. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లతో కూడిన నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకై కొనసాగుతున్న ఏర్పాట్ల గురించి అబ్జర్వర్‌కు కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో చేపట్టిన చర్యల గురించి తెలియజేశారు. కలెక్టర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ తదితరులున్నారు.

ఇంటర్‌లో 60 శాతం ఉత్తీర్ణత

- బాలికలదే పైచేయి
- జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

2023-24 ఇంటర్ విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలు మార్చిలో నిర్వహించగా.. ఫలితాలను బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఫలితాలలో నిజామాబాద్ జిల్లాలో రెండవ సంవత్సరం 60 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇందులో బాలికలు ఉత్తీర్ణతలో పైచేయి సాధించారని జిల్లా ఇంటర్ విద్యార్థి అధికారి రవికుమార్ తెలిపారు. రెండవ సంవత్సరంలో మొత్తం 13,988 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 8,338 మంది ఉత్తీర్ణులయ్యారని, వీరిలో బాలికలు 7,671 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకాగా 5,183 మంది ఉత్తీర్ణులై 67 శాతం మంది పాసయ్యారని పేర్కొన్నారు. అలాగే బాలురు 6,317 మంది పరీక్షలకు హాజరు కాగా 3,152 మంది ఉత్తీర్ణులై 50 శాతం పాస్ అయ్యారని తెలిపారు. అలాగే ఒకేషనల్‌లో రెండవ సంవత్సరం విద్యార్థులు మొత్తం 1,999 మంది హాజరు కాగా 1,049 మంది ఉత్తీర్ణులై 52 శాతం ఉత్తీర్ణులు అయ్యారని, వీరిలో 703 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకాగా 559 మంది పాసై 80 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. బాలురు 1,296 మంది పరీక్షలకు హాజరై 490 మంది పాసై 38 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు వివరించారు.

అలాగే మొదటి సంవత్సరం జనరల్‌లో మొత్తం 14,974 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 7,479 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 50 శాతం పాసయ్యారని, వీరిలో బాలికలు 8076 మంది పరీక్షలకు హాజరు కాగా 4,892 మంది విద్యార్థులు పాసై 60.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 6,898 మంది పరీక్షలకు హాజరు కాగా 2,587 మంది ఉత్తీర్ణత సాధించి 37 శాతం ఉత్తీర్ణులు అయ్యారు. అలాగే ఒకేషనల్ లో మొదటి సంవత్సరం మొత్తం 2,400 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1,036 మంది విద్యార్థులు ఉత్తీర్ణత 43 శాతం సాధించారు.

కాగా గత సంవత్సరం 2022-23 విద్యా సంవత్సరంలో రెండవ సంవత్సరం విద్యార్థులు 60 శాతం పాస్ కాగా ఈ సంవత్సరం కూడా 60 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే మొదటి సంవత్సరం 2022-23 విద్యా సంవత్సరంలో 51 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఈ సంవత్సరం 50 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలిపారు. కాగా గత సంవత్సరం రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా రెండవ సంవత్సరం విద్యార్థులు ఉత్తీర్ణతలో 26వ స్థానంలో ఉండగా ఈసారి 29వ స్థానంలో ఉందని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు ఉత్తీర్ణతలో గత సంవత్సరం 25వ స్థానంలో ఉండగా ప్రస్తుతం 27 స్థానంలో ఉందని అన్నారు.

మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం

- కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానపత్రం అందజేసిన కౌన్సిలర్లు



వినతిపత్రాన్ని అందజేస్తున్న కౌన్సిలర్లు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణపై అవిశ్వాసానికి రంగం సిద్ధమైంది. అందులో భాగంగా పదిమంది కౌన్సిలర్లు బుధవారం అవిశ్వాసం పెట్టారు. కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మరోవైపు మున్సిపల్ చైర్మన్ బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కౌన్సిలర్లు అవిశ్వాసానికి రంగం సిద్ధం చేశారు. ఏదేమైనప్పటికినీ ఎల్లారెడ్డి మున్సిపల్ రాజకీయ సమీకరణలు రోజురోజుకూ మారువుతున్నాయి. గతంలోనే మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం చేసిన కౌన్సిలర్లకు మాజీ శాసనసభ్యులు సురేందర్ జోక్యం చేసుకొని వారిని బుజ్జగించడంతో సమస్య సద్దుమణిగింది. తిరిగి అవిశ్వాసంపై కౌన్సిలర్లు సిద్ధం కావడంతో ఎల్లారెడ్డి మున్సిపల్ రాజకీయ సమీకరణలు మారే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి 29 నామినేషన్లు, 34 సెట్లు దాఖలు



నవతెలంగాణ- కామారెడ్డి

జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి ఎంపీగా పోటీ చేసే అభ్యర్థుల నుంచి బుధవారం వరకు 29 నామినేషన్లు, 34 సెట్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటనలో తెలిపారు. బుధవారం పదిమంది అభ్యర్థుల నుంచి 11 సెట్లు దాఖలు అయ్యాయని అన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి గాలి అనిల్ కుమార్ ఒక సెట్, ధర్మ సమజ్ పార్టీ నుండి దేవ శిఖమణి టీడీఎస్ మనీ టిట్లా ఒక సెట్, రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ నుండి మహమ్మద్ మున్వార్ హుస్సేన్ ఒక సెట్టు దాఖలు చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ నుంచి బట్టన్కి బాలరాజ్ ఒక సెట్టును, కాంగ్రెస్ పార్టీ నుంచి సురేష్ కుమార్ శెట్కర్ రెండు సెట్లను దాఖలు చేశారని పేర్కొన్నారు.

ప్రభుత్వ సలహాదారుతో కలిసి నామినేషన్ వేసిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి 4 సెట్‌ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరుకు అందజేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మాదమ్మోహన్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

బిఎస్‌పి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బాలరాజ్..

కామారెడ్డి జిల్లాకు చెందిన బట్టీకి బాలరాజ్ జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) అభ్యర్థిగా (1) సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరుకు బీఎస్పీ నాయకులతో కలిసి అందజేశారు.

గంజాయి, సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-బాల్కొండ

మండలం పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై శంకర్ మాట్లాడుతూ.. గ్రామంలో యువకులు గంజాయికి అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మిన గంజాయి తాగిన సమాచారం అందించాలని ప్రజలకు సుచించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోను చేసి మీ సమాచారం సేకరిస్తారని, వాటి ద్వారా మీ అకౌంట్ నుండి డబ్బులు మాయం చేస్తారని తెలిపారు. గుర్తుతెలియని వారు ఫోన్లు చేస్తే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని అన్నారు. చిన్నపిల్లలు స్మార్ట్ ఫోన్ వాడటం వల్ల అందులో కొత్తగా యాప్స్ వేసుకుని సైబర్ నేరాలకు బలి అవుతున్నారని, చిన్నపిల్లలకు సెల్ ఫోన్ ఉపయోగించకుండా చూడాలని అన్నారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే 100 ఫోన్ కాల్ ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ లింగన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

13 రోజులపాటు ఓటర్ స్లిప్పులు పంపిణీ

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ఏప్రిల్ 25 నుంచి మే 8వరకు ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. 13 రోజులపాటు జిల్లాలోని ఓటర్లకు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులకు పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించాలన్నారు. ఓటు వేసేందుకు ఓటర్లు ఆధార్ కార్డు, పాన్‌కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, డ్రైవింగ్ లైసెన్స్, ఉపాధి హామీ కార్డు వంటి వాటిలో ఒక దానిని తప్పనిసరిగా తీసుకువెళ్లే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ స్టేషన్ వివరాలు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, సభలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ముందస్తుగా అనుమతులు పొందాలని తెలిపారు. అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జనవరి 23 నుంచి ఏప్రిల్ 15 వరకు మూడు నియోజకవర్గాల్లో 6007 మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో 1815, ఎల్లారెడ్డిలో 1798, కామారెడ్డిలో 2394 మంది యువతీ, యువకులు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. 18 నుంచి 19 ఏళ్ల యువతి, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రభాకర్‌రెడ్డి, కాశీం అలీ, నరేందర్, ఎన్నికల విభాగం అధికారులు అనిల్‌కుమార్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

రైతుల ఖాతాలో రూ.70 కోట్లు జమ చేశాం

- జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాలకు గానూ 264 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 14,331 మంది రైతుల నుంచి 89,244 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు అన్నారు. కామారెడ్డి మండలం గర్గుల్, రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.196.61 కోట్ల విలువైన ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.70 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతులకు డబ్బులు సకాలంలో అందుతున్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి వసతి అందుబాటులో ఉన్నాయా? అని ఆరా తీశారు. వసతులు బాగున్నాయని రైతులు తెలపడంతో ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పౌరసరఫరాల మేనేజర్ నిత్యానంద్, అడ్లూరు ఎల్లారెడ్డి సహకార సంఘం సీఈఓ భైరయ్య, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా పౌరసరఫరాల అధికారి

తిమ్మానగర్‌లో హోరాహోరీగా కుస్తీ పోటీలు

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని తిమ్మానగర్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కుస్తీ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారుల పది రూపాయల కుస్తీ పోటీలు మొదలుకొని రూ.100, 200, 300, 400, 500, 1000, 1500 వరకు భారీ సంఖ్యలో కొనసాగిన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. ఈ పోటీలలో నియోజకవర్గ మండలాలతోపాటు మహారాష్ట్ర, కర్నాటక, అంతర్ జిల్లా సంగారెడ్డిలోని నారాయణఖేడ్, కల్హేర్, సిర్గాపూర్ మండలాల పరిధిలోని ర్యాకల్, సంజీవరావుపేట్, నల్లవాగు, అంతర్‌గావ్ రాజాపూర్, పోచపూర్, బీబీపేట్, కడపల్, మారడీ, ఖానాపూర్, కిష్టాపూర్, మార్తండా, బొక్కస్‌గావ్ గ్రామాల మల్ల యోధులు పాల్గొన్నారు. కాగా ఆఖరి కుస్తీ మూడు తులాల అర్ధ తులం వెండి కడియంను కుస్తీ పోటీల నిర్వాహకులు ప్రకటించారు. దీంతో ఆఖరి కుస్తీకి గానూ మండలంలోని మార్తండ గ్రామానికి చెందిన దత్తు, మహారాష్ట్ర ఉద్గిర్‌కు చెందిన బీష్మాజీయాదవ్ తలపడగా.. మూడున్నర తులాల వెండి కడియాన్ని బీష్మాజీయాదవ్ కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పల్లె శివప్ప, పార్టీ సీనియర్ నాయకులు నీల బోయిన ప్రవీణ్, గుర్రపు పండరి, పల్లె రాజప్ప, సిద్ధం శెట్టి రంజిత్, దేవుసోతు రాజు, సత్య గౌడ్, నల్లాల వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆఖరి కుస్తీ పోటీలో గెలుపొందిన వీరునికి వెండి కడియం అందజేస్తున్న నాయకులు

అక్రమాలకు పాల్పడ్డ ఆ ముగ్గురు ఎవరు?

- తేల్చేది ఎన్నికలకు ముందా? తర్వాతనా..?

నవతెలంగాణ-సదాశివనగర్

అక్రమాలకు పాల్పడ్డ ఆ ముగ్గురు ఎవరనేది తేల్చేది ఎన్నికలకు ముందా.. తర్వాతనా..? అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గెలిచిన తర్వాత మండలంలోని మర్కల్ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. మండలంలో 24 మంది సర్పంచ్‌లు ఉన్నారు. అందులో ముగ్గురు సర్పంచ్‌లు అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు కొందరు అధికార పార్టీలోకి చేరారు. మరికొందరు బిజెపి పార్టీలో, మరికొందరు బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. ఆ ముగ్గురు సర్పంచ్‌లు ఎవరనేది ప్రధాన కూడళ్లలో చర్చ సాగుతోంది. పార్టీ మారితే అక్రమాలకు పాల్పడిన వారు మంచివారవుతారా? లేదా లోక్‌సభ తర్వాత అక్రమాలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకుంటారా..? అనేది పలువురు చర్చించుకుంటున్నారు. ఏదేమైనా అక్రమాలకు పాల్పడిన సర్పంచ్‌లపై చర్యలు ఎలా ఉంటాయో వేచిచూడాల్సి ఉంది.

నేటి నుంచి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు

- ఓపెన్ ఇంటర్, ఓపెన్ 10వ తరగతికి 11 సెంటర్లు

నవతెలంగాణ-కామారెడ్డి

నేటి నుంచి కామారెడ్డి జిల్లాలో జరగబోయే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలకు 11 సెంటర్లలో పరీక్షలు కొనసాగుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ 6 సెంటర్లో 1432 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తారని, పదవ తరగతిలో 5 సెంటర్లలో 927 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల వరకు అభ్యర్థులకు కేటాయించిన పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాల్ టికెట్లు తీసుకోని అభ్యర్థులు www.Telanganaopenschool.org వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. పరీక్ష రాయడానికి వెళ్లే సమయంలో హాల్‌టికెట్, రైటింగ్ ప్యాడ్, పెన్స్, పెన్సిల్ వంటి రాత సామగ్రిని మాత్రమే తీసుకొని పోవాలన్నారు. సెల్‌ఫోను, క్యాలిక్యులేటర్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఎలాంటివి పరీక్ష హాల్లోకి అనుమతించబడవని పేర్కొన్నారు. అభ్యర్థులకు జారీ చేయబడిన పరీక్ష హాల్టికెట్లలో గాని, ఓఎంఆర్ సీట్ నందు గాని ఏమైనా ప్రింటింగ్ పొరపాట్లు ఉంటే సంబంధిత ఆధార పత్రాలతో ఇన్విజిలేటర్, చీఫ్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలోని ముఖ్య పరీక్ష పర్యవేక్షణ అధికారి అనుమతి లేనిది ఎవరు పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించడం నిషిద్ధమని వివరించారు. పరీక్ష కేంద్రానికి చుట్టుపక్కల 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉన్నందున జన సమూహాలు ఎక్కువగా ఉండకూడదని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:30 నిమిషాల వరకు ఆ ఏరియాలలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

వికలాంగుల సంక్షేమశాఖ సూపరింటెండెంట్‌కు సన్మానం



సూపరింటెండెంట్‌ను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

నూతనంగా చార్జ్ తీసుకున్న జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్‌రావును విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు మార్యద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. గత అధికారుల మాదిరిగా పూర్తి స్థాయిలో అర్హులైన వికలాంగులందరికీ ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ వివిధ పథకాలు అందేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సబ్ కమిటీ చైర్మన్ పంగ ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు గాడి నర్సింలు, సీనియర్ నాయకులు రంగ్యానాయక్, పోశప్ప, బంటు స్వామి, బంజ రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష 37 వేలకు మామిడి తోట వేలం



వేలం పాటలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని మాల్‌తుమ్మెద శివారులో గల ఉద్యానవన క్షేత్రంలో గల మామిడి తోట బుధవారం వేలం నిర్వహించినట్టు హెచ్‌వో రామకృష్ణ తెలిపారు. వేలంపాటలో ఏడుగురు పోటీ పడగా ఎల్లారెడ్డికి చెందిన గోరేమియా లక్ష 37 వేలకు మామిడి తోట సొంతం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏహెచ్ విజయ శేఖర్, ఏఈఓ శ్యామ్, సిబ్బంది ఉన్నారు.

జూన్ 5 వరకు వేసవి నృత్య శిక్షణ శిబిరం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని నటరాజ నృత్య నికేతన్ ఆధ్వర్యంలో నేటి నుండి జూన్ 5 వరకు సమ్మర్ క్యాంప్ ద్వారా నృత్య శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు నాట్య గురువు బాశెట్టి మృణాళిని బుధవారం తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో శాస్త్రీయ నృత్య విభాగంలో ఆంధ్రనాట్యం, పేరిణీ, కూచిపూడి, జానపద నృత్యం, శ్లోకాలు నేర్పడంలో శిక్షణ ఇస్తామని అన్నారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు ఈ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనడం ద్వారా మానసిక వికాసాన్ని ,సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలుగుతారని తెలిపారు. పట్టణంలోని గంగ హాస్పిటల్ ప్రక్కన,, 9550761678 నంబర్‌కు సంప్రదించవచ్చని తెలిపారు.

ఎంపీగా జీవన్‌రెడ్డిని గెలిపించాలి

- పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మాట్లాడుతున్న చిన్నారెడ్డి

నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉపాధి పనులవద్ద కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరించారు. అర్గుల్ ఎంపీటీసీ వనిత, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించిందని, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నారని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి మార్కులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



అను

ఇంటర్మీడియట్ తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల జక్రాన్‌పల్లి మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 59శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరంలో 38శాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థులు భానుమతి 938, మనోజ్ఞ 934, బైపిసిలో ఇంద్రజ - 893, వెన్నెల - 890, సీఈసీ లో శ్రావణి - 923, సంకీర్తన - 870 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో అక్షయ - 449, నేహా - 447, వైష్ణవి 445, గంగోత్రి - 440, రాఘవి - 437 మార్కులు సాధించారు. బైపిసిలో అను 434, రోషిత, తేజస్విని - 417, సాయిలక్ష్మి - 398, సీఈసిలో డి. పల్లవి - 392, వెన్నెల - 375, రాష్ట్రస్థాయి మార్కులతో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, ఇందుకోసం కృషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ రెడ్డి అభినందించారు.

స్టేట్ మొదటి ర్యాంక్ సాధించిన లక్ష్మీ ప్రీతి

నవతెలంగాణ-ముప్కాల్



లక్ష్మీ ప్రీతి

ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన జక్కుల లక్ష్మీ ప్రీతి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో 468 మార్కులు పొంది స్టేట్ మొదటి ర్యాంక్ సాధించినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన జక్కుల ప్రవీణ్ కుమార్-రమాదేవిల కూతురు జక్కుల లక్ష్మీ ప్రీతి హైదరాబాద్‌లోని 'అవిష్కర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ సందర్భంగా ముప్కాల్ అమ్మాయికి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ రావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తు అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో జిజేసి ప్రభంజనం

నవతెలంగాణ-భీంగల్



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని

ఇంటర్ ఫలితాలలో భీంగల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం కొనసాగింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో తుమ్మ సుప్రీకా 955 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. శ్రీపాద వైష్ణవి 935 మార్కుల సాధించి బైపీసీ విభాగంలో టాపర్ గా నిలువగా, జుహానాజ్ 911 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ అబ్బా చిరంజీవి, లెక్చరర్లు విద్యార్థులను అభినందించారు

ఇంటర్‌లో మాక్లూర్ కేజిబివి ప్రభంజనం

నవతెలంగాణ-మాక్లూర్



ఉత్తీర్ణత సాధించిన మాక్లూర్ కేజీబివి విద్యార్థులు

మండల కేంద్రంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ విద్యార్థినిలు బుధవారం విడుదలైన ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కేజీబీవి ప్రత్యేకాధికారి సిఎచ్ ప్రగతి మాట్లాడుతూ.. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో కెజిబివి మాక్లూర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బైపిసి విభాగంలో అర్. స్పందన 423 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. యంపిసి విభాగంలో బి. వైష్ణవి 426 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. రెండవ సంవత్సరం ఫలితాల్లో బైపీసి విభాగంలో బి. శ్రీనిత్య 917 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. యంపసి విభాగంలో బి. నిహారిక 922మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరంలో 56 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43 మంది విద్యార్థులు 77 శాతం ఉత్తీర్ణతను సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 60 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 56 మంది విద్యార్థులు 93 శాతంతో ఉత్తీర్ణతను సాధించారు. వీరిని కళాశాల ప్రత్యేక అధికారి, కళాశాల సిబ్బంది అభినందించారు.

ఇంటర్‌లో సివి రామన్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



ఉత్తీర్ణత సాధించిన సివి రామన్ విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలోని సివి రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో సత్తా చాటినట్టు కళాశాల యాజమాన్యం కొట్టురు గిరిరాజ్ బుధవారం తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో తేజస్వి 448, సాయి తేజ 408, బిపిసిలో నిఖిత 429, పల్లవి 404, సిఈసిలో విద్య 436, నందిని 392, ద్వితీయ సంవత్సర ఎంపీసీలో సాత్విక 935, సాహితీ 928, బిపిసిలో హర్ష 9 6 3, చందన 904 మార్కులు సాధించినట్టు తెలిపారు. సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు కళాశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన ఐడిసిఎంఎస్ చైర్మన్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్



ఐడిసిఎంఎస్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏదుల ఇంద్రసేనారెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

స్టేట్ ఫస్ట్ ర్యాంకులతో

ఎస్ఆర్ విద్యార్థుల విజయ దుంధుబి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం

ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బైరి శ్రీనిధి 468 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించించారని తెలిపారు. ఏ శ్రీనిత్య, యేసుప్రియ, కే. అమూల్య, పి.సాయి శ్రీ, నవదుర్గ, శ్రీచరణ్, ఎం.వైష్ణవి, శ్రీరిత్విక్, డి.అక్షర 467 మార్కులు సాధించారన్నారు. 466 మార్కులు 18 మంది విద్యార్థులు, 465 మార్కులు 40 మంది విద్యార్థులు సాధించారని ఎస్ఆర్ డిజీఎం గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో రాథోడ్ స్నేహ 438 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. టీ ఫాతిమా 436, ఏం నిత్యశ్రీ 436, దుర్గా 436, డి. వైష్ణవి 436 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. కే.రెడ్డి 435 మార్కులు సాధించారు. 430 ఆపై మార్కులు 14 మంది విద్యార్థులు సాధించారని అన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 990 మార్కులతో టాప్ ర్యాంకు సాధించారని, 980 మార్కులతో 43 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బుధవారం ఎస్ఆర్ కళాశాల గంగస్తాన్ క్యాంపస్‌లో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీనియర్ అధ్యాపకులతో విద్య బోధన అందిస్తూ వీక్లీ టెస్టులు నిర్వహించడం సందేహాలను నివృత్తి చేయడం వల్లే స్టేట్ ర్యాంకులు సాధించామని విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా అకాడమీ క్యాలెండర్ రూపొందించి సీనియర్ అధ్యాపకులతో విద్యాబోధన చేయించి, వీక్లీ టెస్టులు నిర్వహించడంతోపాటు సందేహాలను వివక్తి చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేయడం వల్లనే రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం సాధ్యమైందన్నారు. రాబోవు జేఈఈ మెయిన్ మరియు జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో కూడా ఎస్సార్ నిజాంబాద్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేస్తారని అన్నారు. ఈ సంవత్సరం జరిగే నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ఎస్సార్ నిజామాబాద్ విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించే విధంగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుందా అన్నారు. కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి శ్రీకాంత్ మాట్లాడుతూ..

పది సంవత్సరాలుగా కాలేజీ ని ఆదరిస్తున్న పేరెంట్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. తమ సంస్థపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోవు రోజుల్లో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలలో మంచి ర్యాంక్ లు సాధిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హనుమంత్ రావు, ఆగేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి సత్యం, దేవేందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి అకాడమీ ప్రతాప్ రెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో విజేత జూనియర్ కళాశాల ప్రభంజనం

నవతెలంగాణ-బోధన్



అక్షయ | పవిత్ర | హర్షిత్ | లింగురం | సాయికుమార్

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో బోధన్ పట్టణంలోని విజేత జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో బైపిసిలో అక్షయ 433, ఎంపీసీలో హర్షిత్ 465, బైపిసిలో పవిత్ర 437, ఎంపీసీలో లింగురాం 466, బైపిసిలో స్ఫూర్తి 431, ఎంపీసీలో భవాని 467, వినోద్ బైపిసి లో 436, మిత్ర శ్రీ ఎంపీసీలో 466, సతీష్ 430 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో సాయికుమార్ 983, మనస్వి 986, బైపిసిలో పవన్ 966, ఎంపీసీలో వైష్ణవి 989 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ వెంకటరమణారెడ్డి అభినందించారు.

వెక్టర్ విజయకేతనం



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వెక్టర్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో ప్రద్యుమ్న 466, వినీల 466, సంస్కృతి 466, నిశాంత్ రెడ్డి 466, స్నిగ్ధ 466, మొదటి సంవత్సరం బైపీసీలో వర్షిని 437, శ్రద్ధ 435 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం ఎంపీసీలో సాయి దుర్గ 980, చరణ్ ఆదిత్య 979 సాధించారు. బైపీసీలో డి.సౌమ్య 975, ఎస్. శ్రీ వైష్ణవి 975 మార్కులు సాధించారని సంతోష్, గజానన్, కార్తీక్ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 466 మార్కులు 9 మంది విద్యార్థులు సాధించారని, 465 నుంచి 460 మార్కులు 27 మంది విద్యార్థులు సాధించారని, బైపీసీలో 440 మార్కులకు గాను 437 మార్కులు ఎం. వైష్ణవి సాధించిందని, 435 నుంచి 430 మార్కులు 8 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు.

క్షత్రియ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-ఆర్మూర్

ఇంటర్ మొదటి, రెండవ పరీక్ష ఫలితాలలో క్షత్రియ విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో అన్ని గ్రూపులలో విజయకేతనం ఎగురవేసినట్టు కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 467 టి మధురిమ , 466 కే. రుచిత 465 షేక్ మౌలాలి, 464 వివేక్ రెడ్డి, 464 అక్షేష, 464 అలేఖ్య, బైపిసి విభాగంలో 436 కె. శ్రీకృతి, 435 మార్కులు బి. కీర్తన సాధించారని తెలిపారు. ఎంఈసి విభాగంలో 487 బి. లీషా, సిఇసి విభాగంలో 448 మార్కులు బి. అక్షయ సాధించారన్నారు.

ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో 981 అర్చన --- హాల్, 981 ఎం.రోషిని 979 ఆర్. నేహా, బైపిసిలో 973 అమీనా, 972 హరిణి శర్మ, ఎంఈసి విభాగంలో 964 ఏ. రాకి, సిఇసిలో 964 బి స్వామి మార్కులు సాధించినట్ల తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభ కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. కళాశాల ట్రెజరర్ అల్జాపూరు గంగాధర్ విద్యార్థులకు స్వీట్స్, పూల బొకేతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, సెక్రెటరీ అల్జాపూర్ దేవేందర్, అల్జాపూర్ పరీక్షిత్, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.



ఉత్తీర్ణత సాధించిన క్షత్రియ విద్యార్థులు

నందినికి 464 మార్కులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మండలంలోని ఖిల్లాడిచ్‌పల్లి శివారులోని కెజిబివిలో చదివిన మండలంలోని రాంపూర్ (డి) గ్రామానికి చెందిన లచ్చుమొల్ల నందినికి ఎంపిసిలో 470కి గాను 464మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సవిత బుధవారం తెలిపారు. నందిని తల్లిదండ్రులు నవత, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లచ్చుమొల్ల దత్తాద్రి మాట్లాడుతూ.. ప్రైవేట్ కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో తమ సత్తా చాటుకున్నారన్నారు. మొత్తం 66మంది విద్యార్థులకు గాను ముగ్గురికి 464, 461, 460 రావడం అభినందనీయమని అన్నారు.

కామధేను కళాశాల విద్యార్థుల ప్రభంజనం



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కామధేను జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో జె. నవీన (కొండూర్), 455, జె. అక్షయ (ముచ్కూర్) 451, బైపీసీలో టి. విజయ 403, రాణి (హుస్సేన్ నగర్) 402, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బి. వరుణ్ తేజ (రావుట్ల) 918, బైపీసీలో నిఖిత (గోనుగొప్పుల) 869, సీఈసీలో ఎం. వైష్ణవి (కొండూర్) 888 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ పుప్పాల లక్ష్మీ నరసయ్య అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 91శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు ఈ విజయానికి దోహదపడిన అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నరేందర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం గురుకుల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి మార్కులు



ఉత్తీర్ణత సాధించిన ధర్మారం విద్యార్థులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇంటర్ ఫలితాలలో డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బి) సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ బి. సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో యంపిసిలో జి మేఘన, టి. లక్కీ 468, ఆర్ రిషిక 467, బి అశృత 466 మార్కులు సాధించారు. బైపిసిలో కె . వైష్ణవి, 438, యం. జోయ్‌సి, టి కీర్తన, ఆర్. నైనిక 436 మార్కులు సాధించారని చెప్పారు. సీనియర్ ఇంటర్ లో బైపిసిలో కె స్రవంతి 987, టి దేవి 985 మార్కులు సాధించారు. ఎంపిసిలో బి వర్ష బి జయశ్రీ, పి.అభినయ 979, వై.సంధ్య, కె.అస్మిత 977 రాష్ట్ర స్థాయి మార్కులతో మెరిశారు. ఇంటర్ ఫలితాలలో 99శాతం ఉత్తీర్ణత సాధించారు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.

ఇంటర్‌లో నారాయణ విజయభేరి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం

ఇంటర్మీడియట్ ఫలితాలలో నారాయణ విజయభేరి మోగించింది. ఏప్రిల్ 2024 రెండవ సంవత్సరం ఫలితాలలో నిజామాబాద్ నారాయణ జూనియర్ కాలేజ్ విద్యార్థి జూనియర్ ఇంటర్‌లో 467 మార్కులతో నారా మాధవి, నాగస్రావ్య రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు పొంది జిల్లాలో మొదటిస్థానం సాధించడం గర్వకారణం అని నిజామాబాద్ నారాయణ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ కుంట లక్ష్మారెడ్డి, ఏవో మేదరి శేఖర్, కోర్ డీన్ యు.వి. ప్రసాద్, జీఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు అభినందించారు. ఇటీవల విడుదలైన 2024 జేఈఈ మెయిన్, సెషన్ వన్ ఫలితాల్లో నారాయణ 99.62శాతంతో మర్రి హర్ష జిల్లాలో మొదటి స్థానంతో నారాయణ విజయప్రస్థానం ప్రారంభమైందని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్‌లో ఇంటర్ విద్యలో స్థాపించిన రెండవ సంవత్సరంలోనే జిల్లాలో మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో మూడవ అత్యధిక మార్కులు 467 అలాగే 466 వైష్ణవి, పంచమహల్కర్ రియా, 465 కాటేపల్లి సాత్విక్, తాదూరి శ్రీరామ ప్రియ, రాచార్ల బాస్విని, 464 బండి శ్రగ్వి ముగ్గురు, 462 అంబటి శర్వాణి, నల్లూరి శ్లోకా చౌదరి, 461 ఆకుల సుహాస్, 456 గంజి నిహారిక, 455 మెగావత్ అజయ్, 451 గంగోని శ్రీదీప్తి సాధించడం నిజామాబాద్‌లో కొత్త శకానికి నాంది పలుకు తున్నట్లు అయిందన్నారు. జూనియర్ ఎంపీసీలో 470కి 460 పైన మార్కులు 10 మంది సాధించారని తెలిపారు. 466పైన మార్కులు ముగ్గురు, 470కి 450 పైన మార్కులు 13 మంది సాధించారని అన్నారు. రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో మర్రి హర్ష 991, మలిపాటి ఈశా 987, మాలే లిఖిత్ 986, 985 లక్ష్మీ ప్రసన్న, 984 శ్రీజ, 982 మెహర్ నిధి, 978 సిరి గారి హర్షిని, 972 కట్టా శ్రీనివాసరెడ్డి, 972 పెంట కారుణ్య విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం కాలేజీకి గర్వ కారణం అని అన్నారు. జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 424 బెస్ట్ మార్కుతో గోసాల దివ్యశ్రీ సాధించడం ఎంతో గర్వకారణంగా ఉంది అని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు


స్వామివారి రథాన్ని వీధుల గుండా ఊరేగిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి, శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివార్లను, ప్రధాన వీధుల గుండా రథోత్సవాన్ని, పల్లకి సేవలు నిర్వహించారు. కార్యక్రమంలో రంగు రవీందర్‌గౌడ్, భానూరి నర్సారెడ్డి, పడిగల శ్రీనివాస్, దండ బోయిన సంజీవ్, రాజేందర్‌గౌడ్, నామాల రవి, తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు వితరణ


పుస్తె మట్టెలు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలో మున్నూరు కాపు కాచిగూడ మహాసభ ద్వారా కట్లేకుంట నరసవ్వ నడిపి లింగయ్య కుమార్తె మానస వివాహానికి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పుస్తె మట్టెలను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు కడెం శ్రీకాంత్, ఉపాధ్యక్షులు బండారి చంద్రశేఖర్, లాగల మహిపాల్, పైడాకుల రాజేందర్, అంజయ్య, ఎర్రోళ్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీల్లో తక్కువ ఉత్తీర్ణత

- రెంజల్ ఆదర్శ పాఠశాలలో 35 శాతం ఉత్తీర్ణత..
- రామారెడ్డి కళాశాలలో 5శాతమే..

నవతెలంగాణ-విలేకరుల బృందం

రెంజల్ : మండలంలోని ఆదర్శ పాఠశాలలో 35 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 139 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా కేవలం 49 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 118 మంది విద్యార్థిని విద్యార్థులలో కేవలం 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని ఆయన తెలిపారు. పాఠశాల టాపర్‌గా దగ్గుల నరేందర్ (ఎంపీసీ), చీరడి అంజలి (బైపిసి), శ్రావణి (సిఇసి) టాపర్లుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.

రామారెడ్డి : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వెలుబడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మొదటి సంవత్సరంలో 95 మంది విద్యార్థులకు గాను 5 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 101 మంది విద్యార్థులకు 5మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కళాశాలలో 5శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ ఒక ప్రకటనలో తెలిపారు.

కోటగిరి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ 195 మందికి 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని (45 శాతం), ద్వితీయ సంవత్సరంలో 174 మందికి గానూ 124 మంది ఉత్తీర్ణులైనట్లు (71 శాతం) కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ తెలిపారు. మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో 50 మంది సెకండియర్ విద్యార్థులకు 50 మంది ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోబిన్ తెలిపారు. షేక్ సుభాన్ బైపీసీలో 956 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. బైపీసీలో 956 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

బోధన్ : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో వారి ప్రతిభను చూపారు. ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో మేఘన 913 మార్కులు, బైపిసిలో మైమోనతస్నీమ్ 943 మార్కులు, వోకేషనల్ కోర్స్ ఎమ్.ఎల్.టీలో శ్రీలేఖ 940, బైపిసిలో పి.వైశాలి 904 మార్కులు సాధించారు. వారిని ప్రిన్సిపాల్ నిఖత్ కౌసర్ అభినందించారు.

భిక్కనూర్ : భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరంలో రంజిత్ కుమార్ 383/470, రెండవ సంవత్సరంలో నాగ వైష్ణవి 805/1000, సిఇసి మొదటి సంవత్సరంలో చరణ్ 335/500, రెండవ సంవత్సరంలో నిఖిల్ 636/1000 మార్కులు సాధించారు. ఇదిలా ఉండగా.. మొదటి సంవత్సరంలో 57 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 4 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. రెండవ సంవత్సరంలో 84 విద్యార్థులు పరీక్షలు రాయగా 4 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు.

మండలంలోని జంగంపల్లి గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ కళాశాలలో మొదటి సంవత్సరంలో బైపీసీ మమత 354/440, రెండవ సంవత్సరంలో ఎంపీసీ విజయ 939/1000, బైపీసీ మానస 890/1000 మార్కులు సాధించారు. మొత్తం కళాశాలలో మొదటి సంవత్సరం 50 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఒక్క విద్యార్థి కూడా ఉత్తీర్ణులు కాలేదు. రెండవ సంవత్సరంలో 46 విద్యార్థులు పరీక్షలు రాయగా 32 విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు 2 విద్యార్థులు పరీక్షలు రాయలేదు.

మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలలో మొదటి సంవత్సరంలో ఎంపీసీ హరిణి 459/470, బైపీసీ అశ్విని 424/440 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 47 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 39 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

సిద్ధ రామేశ్వరనగర్ గ్రామ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరంలో ఎంపీసీ నగేష్ 451/470, బైపీసీ మనీష్ 411/440, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ తారక్ 938/1000, బైపిసి అనుదీప్ 923/1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 74 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 63 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

లింగంపేట్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు సత్తా చాటుకున్నారు. బైపీసీ ఎంపీసీ రంగంలో అత్యధిక మార్కుల సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి టాపర్ ఆసిఫ్ 822/1000, బైపిసి సెకండియర్ సైత 777/1000, ఎంపీసీ మొదటి సంవత్సరం సారిక 744/1000, ఎంపీసీ రెండవ సంవత్సరం అనూష 725/1000, సిఇసి రెండో సంవత్సరం మానస 616/1000 మార్కులు సాధించారు. మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం ఎంపీసీ బైపీసీ 37 మంది విద్యార్థులకు గాను 17 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ బైపీసీ 31 మంది విద్యార్థులకు గానూ 16 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలకు చెందిన మొదటి సంవత్సరం 49 మంది విద్యార్థులకు గానూ 38 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 46 మందికి గాను 38 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిషన్, కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వాసంతి విద్యార్థులను అభినందించారు.

దోమకొండ : మండల కేంద్రంలోని బాలికల రెసిడెన్షియల్ గురుకులంలోని ప్రథమ సంవత్సరం 107 మంది విద్యార్థినీలు, ద్వితీయ 118 మంది విద్యార్థినీలు ఫస్టియర్ యంయల్‌టీ గ్రూప్‌లో భువనేశ్వరి 489 మార్కులు, ఎంపీసీ గ్రూప్‌లో అమూల్య 423, బైపీసీలో రక్షిత 412 మార్కులు, ఇంటర్ సెకండ్ ఇయర్‌లో యంయల్‌టీలో అక్షిత 986, ఎంపీసీలో సోనియా 955, బైపీసీలో నందిని 943 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శివ రాములు తెలిపారు.

సీతారాంపల్లి గ్రామంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 62 మంది విద్యార్థినీలు, సెకండ్ ఇయర్ 72 మంది విద్యార్థినిలు పాల్గొన్నారని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో శ్రావ్య 368, బైపీసీలో రానగాణ్య 364 మార్కులు సాధించారు. ఇంటర్ సెకండియర్‌లో ఎంపీసీలో అఖిల 911 మార్కులతో ప్రథమ స్థానం, బైపీసీలో దివ్య లక్ష్మి 886 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మమత తెలిపారు.

బీఆర్ఎస్‌కు కొమ్ముకాస్తున్న సెక్రటరీపై చర్యలు తీసుకోవాలి

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నల్లాల వినయ్ కుమార్


గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చిత్రపటం

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని తిమ్మానగర్ గ్రామపంచాయతీ సెక్రటరీ రుక్మిణి బిఆర్ఎస్ పార్టీకి కొమ్ము కాస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నల్లల వినయ్ కుమార్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కేంద్ర, రాష్ట్రాల చీఫ్ ఎలక్షన్ కమిషనర్లు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాన్ని తొలగించాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పంచాయతీ పరిధిలోని ప్రధాన కూడళ్లతో పాటు, ఆయా వార్డులలో పార్టీల కరపత్రాలు, గోడలపై రాతలను చెరిపేయాల్సి ఉండగా అందుకు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ పార్టీ కార్యకర్తగా వ్యవహరిస్తూ పార్టీ కార్యకర్తలతో మమేకమై సేవలందిస్తున్నారని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆదరణ చూపుతున్న సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆయన కోరారు.

సంగారెడ్డి తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు


సంగారెడ్డికి బయలు దేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పిట్లం

జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేయనున్న తరుణంలో ఆయనకు మద్దతుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. తమ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ జహీరాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేయనున్న తరుణంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి వల్లూరి క్రాంతి కుమార్‌కు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగండ్ల శ్రీనివాస్‌రెడ్డి, చిప్ప శివ, వెంకట్‌రెడ్డి, మైనార్టీ నాయకులు తదితరులు తరలివెళ్లారు.

డ్రాయింగ్ పరీక్ష ఫలితాల్లో గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-బోధన్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్, టైలరింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షలలో బోధన్ మండలం నుంచి ఈ సంవత్సరం అధిక సంఖ్యలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో బెల్లాల్ సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించారు. తేజ డ్రాయింగ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు ప్రముఖ చిత్రకళ బోధకులు లక్ష్మణ్, గురుకుల విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. అందులో రవితేజ, చరణ్‌తేజ్, రాము, అజిత్ కుమార్ ఉత్తీర్ణత సాధించారు. డ్రాయింగ్ హయ్యర్ గ్రేడ్ పరీక్షలో అవంతిక, టైలరింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షలో స్రవంతి ఉత్తీర్ణత సాధించినట్లు తేజ డ్రాయింగ్ ఇన్‌స్టిట్యూట్ చిత్రకళ బోధకులు లక్ష్మణ్ తెలిపారు. ప్రతి సంవత్సరం డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షలకు హాజరయ్యే వారికి ఈ శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యా వికాస్ ప్రభంజనం


అరుణ్‌కుమార్ ఓంకార్ అరుణ్ గణేష్ శ్రీని

నవతెలంగాణ-బోధన్


ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదల కావడంతో బోధన్ పట్టణంలోని విద్యావికాస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో అరుణ్ కుమార్ 986, ఓంకార్ 982, టి.అరుణ్ 975 మార్కులు సాధించారు. బైపిసిలో గణేష్ 977, శ్రీని 973, సిఈసి గ్రూప్‌లో అనిల్ నాయక్ 868, ఎంఈసి గ్రూపులో సాయిశ్రీ 918 మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎంపీసీలో హర్షిత 467, భూమిజ 463, జైపాల్ 462, రుతికేశ్వర్ 462, శృతి 461 మార్కులు సాధించారు. బైపిసిలో సబత్ సమీన్ 437, శృతి 436, శ్రీవాణి 431, అలాగే సిఈసి గ్రూపులో యాస్మిన్ 436, ఎంఈసి గ్రూపులో మునిఉద్దీన్ 451 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ అనంతలక్ష్మి అభినందించారు.

రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించిన
విఆర్‌కే జూనియర్ కళాశాల విద్యార్థి


అఫియా నందిని పూజ

నవతెలంగాణ-కామారెడ్డి

విఆర్‌కే జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి, ద్వితీ య సంవత్సరాల ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనాన్ని సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల సీఈవో ఎం.జైపాల్‌రెడ్డి అభినందించారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో విద్వేష్ 467/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడని తెలిపారు. కే పూజ 463/470 మార్కులు సాధించి కామారెడ్డిలో టాపర్‌గా నిలిచిందన్నారు. బైపిసిలో పూర్వజ 429/440 మార్కులు సాధించి కాలేజ్ టాపర్‌గా నిలిచిందన్నారు. సీఈసీలో నందిని 460/500 మార్కు లను సాధించిం దన్నారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ లో ఆఫియా 986/1000 మార్కు లు సాధించి కాలేజ్ టాపర్గా నిలిచిందన్నారు.


పూర్వజ విద్వేశ్

బైపీసీలో మహాదేవి 900/1000 మార్కులు సాధించిందని తెలిపారు. కాగా ఈ విద్యార్థులను కళాశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో డిన్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ శివాజీ రావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

- భారీగా తరలిన నాయకులు


నామినేషన్ దాఖలుకు తరిలిన నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

జహీరాబాద్ ఎంపీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సురేష్ షెట్కార్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల నాయకులు పెద్ద సంఖ్యలో సంగారెడ్డి జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు రామ్‌పటేల్, నాగేష్ పటేల్, శాంక్ పాటిల్, దీన్ దయాల్, శివాజీ పటేల్, ఉమాకాంత్ పటేల్, తదితరులున్నారు.

తాగునీటిని వృథా చేయొద్దు

- ఎంపీడీవో ప్రవీణ్ కుమార్


నీటి ట్యాంకును పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భిక్కనూర్

తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఎక్కడ కూడా కాలనీలలో నీటిని వృథా చేయవద్దని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సూచించారు. బుధవారం భిక్కనూర్ పట్టణ కేంద్రంతో పాటు జంగంపల్లి గ్రామంలో సింగిల్ ఫేసు మోటార్ సమీపంలో మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేసి ట్యాప్‌లను ఏర్పాటు చేశారు. పంచాయితీ బోర్లను ఆన్‌చేసి నీటిని వృథా చేస్తే చర్యలు తప్పవని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు మహేష్, బాబు తదితరులున్నారు.

మేడే గోడప్రతుల ఆవిష్కరణ


గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కోటగిరి

సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ పిలుపు మేరకు బుధవారం కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి విటల్‌గౌడ్ మాట్లాడుతూ.. మే 1న కోటగిరి బస్టాండ్ ఆవరణలో 138వ మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికులను రోడ్డున పడేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగాలన్నింటినీ ప్రయివేటీకరణ చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలను అంతం చేయాలని, అందుకు కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నల్లగంగాధర్, సున్నం భరత్, సిపిఐ నాయకులు జి.రాజు, మాస్కుల గంగారం, గొడుగు హనుమాండ్లు, కప్ప సాయిలు వసీం తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-వర్ని

మండలంలోని జలాల్పూర్ గ్రామంలో శ్రీ కోదండ రామయ్య విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ మహోత్సవంలో మాజీ డిసిసిబి చైర్మన్, బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ పోచారం భాస్కర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గంగారం, గంగాధర్, కలల గిరి, కార్యదర్శి గోపాల్, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు


వివాహ వేడుకల్లో పాల్గొన్న షబ్బీర్ అలీ

నవతెలంగాణ-రామారెడ్డి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్‌రెడ్డి కుమారుడు, గిరెడ్డి అనిరుద్‌రెడ్డి వివాహానికి ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, దోమకొండ జెడ్పిటిసి తిరుమలగౌడ్‌తో కలిసి హైదరాబాద్‌లోని పటాన్‌చెరువు ఫంక్షన్ హాల్‌లో వేడుకల్లో బుధవారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నారెడ్డి మోహన్‌రెడ్డి, గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నారెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్


మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణకు కండువా వేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ప్రధాన అనుచరుడు ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలినట్టయింది. ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ దామోదర రాజనర్సింహ, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు తాజా మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని గురు ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన అయిండ్ల వార్ హనుమాన్లు కుమారుని పెళ్లికి జుక్కల్ ఎమ్మెల్యే సతీమణి తోట అర్చన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించిన కందకుర్తి విద్యార్థి



మెడల్ అందుకున్న క్రీడాకారుడు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన కృష్ణవంశీ జిల్లా స్థాయిలో 2000 పరుగు పందెంలో ద్వితీయ స్థానాన్ని సంపాదించుకున్నారు. మహాత్మ జ్యోతి పూలే గురుకుల పాఠశాల రాంపూర్‌లో చదువుతున్న కృష్ణవంశీ జిల్లాస్థాయి పోటీలలో తన ప్రతిభను చాటి ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

బీజేపీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకే ప్రభాకర్



నవతెలంగాణ-గాంధారి

మండలంలోని మాధవపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఏకే ప్రభాకర్‌ను పార్టీ అధిష్టానం కామారెడ్డి భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన అధిష్టానానికి, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

మాజీ సింగిల్ విండో చైర్మన్ గృహప్రవేశానికి హాజరైన హరీష్ షిండే



నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ పాకల్‌వార్ విజయ్‌కుమార్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి జుక్కల్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు హరీష్ షిండే హాజరయ్యారు. ఆయన వెంట బిచ్కుంద, మద్నూర్ మండలాల యువ నాయకులు పాల్గొన్నారు.

నియో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-నందిపేట్

మండలకేంద్రంలోని నియో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే, స్కూల్ మ్యాగజైన్ ఆవిష్కరణ బుధవారం నిర్వహించారు. పాఠశాలలో యూకేజీ నుండి ఐదవ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి విద్యార్థులను పైతరగతులకు ప్రమోట్ చేశారు. తల్లిదండ్రుల చేతుల మీదుగా స్కూల్ మ్యాగజైన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవికిరణ్, ప్రైమరీ కోఆర్డినేటర్ అఖిల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

పలు అభివృద్ధి, శుభ కార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మండలంలోని పలు అభివృద్ధి, శుభ కార్యక్రమాల్లో బుధవారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పాల్గొన్నారు. కొత్తపేట గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎల్లన్న, ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, భోజన్న, సాయి రెడ్డి, కుమార్, రమేష్ నరేష్, సురేష్, యూత్ లీడర్ వినోద్, తదితరులు పాల్గొన్నారు. మల్కాపూర్ లోని పార్టీ కార్యకర్త వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.


శుభ కార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఈరవత్రి అనిల్‌కు సన్మానం


అనిల్‌ను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నందిపేట్

మాజీ ప్రభుత్వ విప్, తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అయిన తరువాత బుధవారం మొట్ట మొదటి సారిగా నందిపేట్ మండలానికి విచ్చేసిన ఈరవత్రి అనిల్‌ను కాంగ్రెస్ నాయకులు శాలువా తో సత్కరించి పూలమాల వేసి సన్మానించారు. కార్యక్రమంలో నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, డీసీసీ ఉపాధ్యక్షులు పెంట ఇంద్రుడు, డీసీసీ జనరల్ సెక్రటరీ వై యస్ గంగాధర్,ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్డిగారి నిఖిల్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దమ్మాయి శ్రీనివాస్, మైనారిటీ మండల అధ్యక్షులు యూసఫ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పిరాజీ నాగరాజు, సీనియర్ నాయకులు మన్నే సాగర్, నందిపేట్ మండల సోషల్ మీడియా ఇంఛార్జి శివ, అక్బర్, అమీర్,సమీర్, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు బాలికల పాఠశాల విద్యార్థినులు ఎంపిక


రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన విద్యార్థినిలు

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా పరిషత్ గర్ల్స్ ఉన్నత పాఠశాలకు చెందిన పి శ్రావణి అండర్-16, వంద మీటర్ల పరువు పందెంలో మొదటి స్థానం సంపాదించింది. అండర్-14 100 మీటర్ల పరుగు పందెంలో ఎన్. రిషిక మూడవ స్థానం సాధించినట్టు పాఠశాల పిడి గోపిరెడ్డి బుధవారం తెలిపారు. శ్రావణి ఈనెల 28వ తేదీ నుంచి సూర్యాపేటలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కాంపిటీషన్‌కు సెలెక్ట్ అయినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వనజ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గెలుపొందిన క్రీడాకారినులను అభినందించారు .


మూలుగు రాజేందర్ స్మారక స్థూపం నిర్మాణం పనులు ప్రారంభం


స్థూపం నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-సిరికొండ

సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ నాయకులు, రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ మూలుగు రాజేందర్ స్మారక స్థూపం నిర్మాణం పనులను బుధవారం ప్రారంభించారు. డివిజన్ నాయకులు ఎం. లింబాద్రి ముగ్గు పోయగా, ఆర్. దామోదర్ మట్టితవ్వి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్ మాట్లాడుతూ.. కామ్రేడ్.మూలుగు. రాజేందర్ సిరికొండ మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా రైతాంగ పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. మండలంలో సిరికొండ, రావుట్ల, గడ్కోల్, తూంపల్లి లాంటి గ్రామాల్లో భూపోరాటాలు చేపట్టిన దానిలో అయన కృషి చిరస్మరణీయం అన్నారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్)నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఈ.రమేష్, (ఏఐపీకేఎంఎస్) జిల్లా నాయకులు బి. కిషోర్, సిపిఐ(ఎం ఎల్.) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి పద్మావతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరం లోని లక్ష్మీ బాలాజీ ట్రైల్స్ గిరి శ్రీ శివాజీ మహారాజ్ సేవాసమితి కాలనీలో చలివేంద్రాన్ని జిల్లా జడ్జి పద్మావతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ.. సేవాసమితి అధ్వర్యంలో 9వ సంవత్సరం చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా శివాజీ సేవా సమితి అధ్యక్షులు ముజ్జి లక్ష్మణరావు, జిల్లా శివాజీ మహారాజ్ సేవా సమితి సభ్యులు గడప రవి, గజానంద్ వేములవాడ దేవదాస్, నరేందర్, మెకానిక్ శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించుకుందాం

- మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కెర భూమన్న

నవతెలంగాణ-సిరికొండ

మాదిగల అభివృద్ధికి బిజెపికి మద్దతు ఇసే ఏనాడు సహకరించలేదని, 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో వర్గీకరణ సాధన కోసం పని చేసిన ఎమ్మార్పీఎస్ నాయకుల అభివృద్ధికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఏనాడు సహకరించి ఆదుకోలేదని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కెర భూమన్న ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నాయకులకు అన్ని రాజకీయ పార్టీల నుండి ఎంపీ టికెట్లను ఇప్పించడానికి మందకృష్ణ మాదిగ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుల రాజకీయ ఎదుగుదలకు, ఆర్థిక ఎదుగుదలకు మందకృష్ణ మాదిగ ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పుడైనా అన్ని రాజకీయ పార్టీలలో ఎమ్మార్పీఎస్ నేతలకు ఎంపీ టికెట్లు ఇప్పించాలని డిమాండ్ చేయాలి. ఎంఆర్పీఎస్ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు అంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీల్లో ఎంపీ టికెట్లు ఇప్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎంపీ టికెట్లు ఇవ్వలేదని శత్రువుగా భావిస్తున్న మందకృష్ణ మాదిగ జతికోసం పనిచేసిన ఎమ్మార్పీఎస్ నాయకులకు ఎంపీ టికెట్లు ఇవ్వాలని ఎందుకు డిమాండ్ చేయలేదని ప్రశ్నించారు. నాగర్ కర్నూల్‌లో రాష్ట్రం లోనే అత్యధికంగా 3 లక్షల పై చిలుకు ఉన్న మాదిగల పక్షాన సీనియర్ నాయకులకు వరంగల్ రెండో స్థానంలో ఎంఆర్పీఎస్ ఉద్యమంలో కీలకంగా పనిచేస్తున్న నాయకులకు బిజెపి పార్టీ నుంచి ఎంపీ టికెట్లను ఇప్పించలేదని ప్రశ్నించారు. కృష్ణ మాదిగ స్థాపించిన మహాజన సోషలిస్టు పార్టీ పెట్టి రెండుసార్లు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరిగినా ఎంత మందికి ఎమ్మెస్పీ పార్టీ తరపున టికెట్లు ఇచ్చి ఆదుకున్నారో చెప్పాలని కొక్కెర భూమన్న డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు కట్టుబడి ఉందని గత ఎన్నికల్లో మీరే కదా కాంగ్రెస్‌కు మాదిగలు ఓట్లు వేయాలని పిలుపునిచ్చింది అప్పటికి ఇప్పటికి తేడా ఏంటో మాదిగ జాతికి వివరించాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు అన్ని పార్టీలు కట్టుబడి ఉన్నాయి అనే విషయం అందరికి తెలిసిందే. చేవెళ్ళ డిక్లరేషన్‌లో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పొందుపరిచిందని తెలిపారు. పదిసంవత్సరాలుగా మాదిగలను మోసం చేసిన పార్టీ బిజెపికి ఓట్లు వేయాలని కృష్ణ మాదిగ చెప్పడం బాధాకరమైన విషయం అన్నారు. బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో దళితుల పరిస్థితి మీకు తెలియదా అని ప్రశ్నించారు. అందరం ఏకమై కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓట్లేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో లింగం పల్లి పోషన్న, రూరల్ ఇన్చార్జి బచ్చుపల్లి దేవయ్య , ఆర్మూర్ ఇన్చార్జి బొట్ల గంగారాం తది తరులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న అధ్యక్షులు కొక్కెర భూమన్న

బీజేపీ, బీఆర్ఎస్ దోచుకోవడం.. దాచుకోవడమే

- రాక్షస పాలనకు ప్రజలు బొంద పెట్టిండ్రు
- మాజీమేయర్, కాంగ్రెస్ నాయకులు సంజయ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీజేపీ, బీఆర్ఎస్ దోచుకోవడం.. దాచుకోవడమేనని, బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రజలను మోసం చేయడంతోనే రాక్షస పాలనను ప్రజలు బొంద పెట్టారని మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని, అభివృద్ధి శూన్యమని అన్నారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ప్రజలు ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు. బుధవారం నిజామాబాద్ నగరంలోని ప్రగతినగర్‌లోగల మున్నూరు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎమ్మెల్సీగా అపార అనుభవం ఉన్న రాజకీయ నాయకుడని అన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, నిజామాబాద్ జిల్లాలో భారీ మెజార్టీతో జీవన్ రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో మెడికల్ కళాశాల, తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. ప్రజలకు తాగునీటి కొరత లేకుండా డిఎస్ ఇంటింటికి గోదావరి నీళ్లు అందించిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు. గతంలో జర్నలిస్టులకు రెండు దఫాలు ఇల్లు స్థలాలు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపిస్తే తెలంగాణ యూనివర్సిటీకి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. డిఎస్ హయాంలో జక్రాన్‌పల్లిలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు ప్రతిపాదన పెట్టినప్పటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మరుగున పడిందని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి ఎంపీ ధర్మపురి అరవింద్ ఎలాంటి నిధులు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధిని బిఆర్ఎస్, బిజెపి పూర్తిగా విస్మరించిందని అన్నారు. అసలు భగవం తుడికి రాజకీయాలకు సంబంధం ఏమిటి అని... దేవుడు పేరు చెప్పుకొని బిజెపి రాజ కీయం చేస్తుందని మండి పడ్డారు. 2014 ఎంపీ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు తీసుకొస్తానని ప్రజలను మోసం చేసిన విషయం విదితమే. 2019ఎన్నికలో పసుపు బోర్డు తెస్తానని గత ఎంపీ ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి మోసం చేసిన ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు అడ్రస్ ఎక్కడ అని ప్రశ్నించారు. ఇప్పుడు షుగర్ ఫ్యా క్టరీ తెరిపిస్తానని అరవింద్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. నిజామాబాద్ నగరంలో విచ్చలవిడిగా శివాల యాలు, రామాలయాల భూ ములను కబ్జా చేశారని, కబ్జాలని బీఆర్ఎస్, బిజెపి ఆపలేకపోయారని ధ్వజమె త్తారు. భూ కబ్జాలపై కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విచారణ చేప డుతుందన్నారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేసేది లేదని పార్లమెంట్లో కేంద్రమంత్రి చెబితే ప్రధాని మోదీ మాత్రం నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడంలో అర్థం లేదని అన్నారు. ఈ మాటలు చూస్తుంటే కేవలం ఎన్నికల స్టంట్ గానే అనిపిస్తుందన్నారు.


మాట్లాడుతున్న సంజయ్

బీఎల్‌పీ ఎంపీ అభ్యర్థిగా అబ్బగొని అశోక్ గౌడ్ నామినేషన్



నామినేషన్‌ను స్వీకరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-బాల్కొండ

బహుజన లెఫ్ట్ పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన అబ్బగోని అశోక్ గౌడ్ బుధవారం నిజామాబాద్ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ దాఖలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో బహుజన లెఫ్ట్ పార్టీ నుండి అబ్బగోని అశోక్ గౌడ్ బాల్కొండ నియోజకవర్గం నుండి పోటీ చేశారు. అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కు విద్య వైద్య ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని, వారికి అన్ని విధాలుగా అండగా నిలబడే ఏకైక పార్టీ బహుజన లెఫ్ట్ పార్టీ అని తెలియజేశారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి సబ్బని లత, ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, ఎంసిపిఐ నాయకులు రాజేశ్వర్, బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు జగదీశ్వర్, బహుజన లెఫ్ట్ పార్టీ విద్యార్థి సంఘం నాయకులు సాయికుమార్త తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన

- పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి


విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి గ్రామంలో 'శ్రీ మల్లన్న స్వామి' విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో ధ్వజ స్తంభ ప్రతిష్టాపన చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, జోగు నర్సయ్య,యాదవ సంఘ పెద్దలు,కుల సంఘ సభ్యులు, యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో సునీల్ రెడ్డి

వేంపల్లి గ్రామంలో 'శ్రీ మల్లన్న స్వామి' విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. యాదవ సంఘ సభ్యులు సునీల్ రెడ్డికి మల్లన్న చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్, మాజీ ఉప సర్పంచులు జక్క గంగారాం, ఏట్టెం మహేష్, యాదవ సంఘ పెద్దలు, కుల సంఘ సభ్యులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా కృషి చేయాలి

- కొత్త ఓటు నమోదుకు నేడు ఆఖరు తేదీ
- తహసిల్దార్ ఆంజనేయులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా మహిళా సంఘాల సభ్యులు, అదేవిధంగా అన్ని శాఖల సిబ్బంది కృషి చేయాలని తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు. బుధవారం స్వీప్‌లో భాగంగా స్థానిక ఐకెపి కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో వేరువేరుగా నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో 911 మహిళా సంఘాలు ఉండగా 9400 మంది సభ్యులు ఉన్నారని, ప్రతి ఒక్క సభ్యురాలు తమ బంధువులు అందరితో సహా ఓటు హక్కు వినియోగించుకునేలా మహిళా సంఘాల నాయకులు, ఐకెపి సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఏప్రిల్ 25వ తేదీతో ఓటరు నమోదు అవకాశం పూర్తవుతుందని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో వంద శాతం పోలింగ్ అయ్యేలా ప్రతి ఒక్కరు సహకరించాలని తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చింత రాజ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సదశివావ్, ఏటీఎం కుంటగంగారెడ్డి, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, వీవో ప్రతినిధులు, సీసీలు, పంచాయితీ కార్యదర్శులు, కారోబార్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రెవెన్యూ పంచాయితీ రాజ్ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ ఆంజనేయులు

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వం

- రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి 250రోజుల పనికల్పించాలి
- ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-సిరికొండ

కేంద్రప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పూనుకుంటున్నదని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామంలో ఉపాధి కూలీల పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ ఆర్‌ఈజిఎస్)కు ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందని అన్నారు. తక్కువ వేతనాలు ఇస్తున్నా వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకునేందుకు ఉపాధి పనికి వెళుతున్నారని తెలిపారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ఎంఎంఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడంతో సమస్య మొదలైందని అన్నారు. ఉపాధి కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయలు ఇవ్వాలని తెలిపారు. వారానికి ఒకసారి మాస్టర్ ఫ్లేసిప్పులను ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని అన్నారు. వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రమాద బీమా 10 లక్షలు అవకాశం కల్పించాలని, చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని, రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలని తెలిపారు. పని ప్రదేశంలో ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచినీళ్ల, టెంటు సౌకర్యం, వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలన్నారు. పారలు, బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలని గోకినపల్లి వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవ సాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్)నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఈ.రమే ష్ అధ్యక్షత వహించాగా (ఏఐపీకేఎంఎస్) జిల్లా నాయ కులు బి. కిషోర్, సిపిఐ(ఎం ఎల్.) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, మండల కమిటీ సభ్యులు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

తల్లిదండ్రులు ఆలోచించండి

- బిసి సెల్ పట్టణ అధ్యక్షులురమణ దొండి



నవతెలంగాణ-ఆర్మూర్

ఏ పరీక్షలోనైనా తమ పిల్లలకు మంచి మార్కులు వస్తే తల్లిదండ్రుల కంటే సంతోషించే వారు ఎవరూ ఉండరు. కానీ మార్కులు తక్కువ వస్తేనో.. లేక ఫెయిల్‌ఐతే పిల్లలు దిగులు పడటం, డిప్రెషన్లోకి పోవటం సహజమే. ఈ సమయంలో తల్లిదండ్రులుగా మీరందరూ ఆలోచించాల్సిన విషయా లు ఉన్నాయని బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు రమణ దొండి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజల్ట్ వచ్చాక పిల్లలు డల్‌గా ఉంటే వారితో గడపాలని, వారిలో ధైర్యాన్ని నింపి వారం రోజులు ఇలా చేస్తే, వారు దిగులు మరచి, మళ్లీ చదువుకు సిద్ధమైపోతారని పేర్కొన్నారు. కటువుగా మాట్లాడకండి... కోపాన్ని ప్రదర్శించవద్దని అన్నారు. ఇంటికి వచ్చిన మీ బంధువులతో మీవాడి రిజల్ట్ గురించి చర్చ చేయొద్దని ఒకవేళ వాళ్లు అడిగినా.. ' వాడి స్థాయికి బాగానే కష్టపడ్డాడు... ఫర్వాలేదు' అని చెప్పి సరిపెట్టండి తప్ప వాళ్లముందు మీ పిల్లలను చిన్నబుచ్చటం చేయవద్దని సూచించారు.

పాఠశాల అభివృద్ధికి రూ.2వేలు విరాళం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూపన్‌పల్లిలో ఆంగ్ల భాషోపాధ్యయులుగా పని చేస్తున్న బట్టు. కృష్ణారెడ్డి పాఠశాల అభివృద్ధి సంక్షేమం దృష్ట్యా 2000 రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శకుంతల దేవికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉత్తమమైన బోధన చేయడానికి పాఠశాలకు సరైన మౌలిక వసతుల కల్పన కు పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు సహకరించి పాఠశాలను ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేయాలని తెలిపారు. విరాళం ఇచ్చిన ఉపాధ్యాయుడిని ప్రశంసించారు.


పాఠశాల అభివృద్ధికి విరాళం అదజేత

ముదక్‌పల్లిలో కుస్తీ పోటీలు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని ముదక్‌పల్లి గ్రామంలో బుధవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మండలంతో పాటు జిల్లాలోని మల్లయోధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కుస్తీలో తలపడుతున్న మల్లయోధులు

నిర్భయ సేవింగ్ ఖాతా చెక్కు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారుడు శంకర్ ప్రమాదవశాత్తు మరణించగా ప్రమాద బీమా సౌకర్యం ద్వారా ఆయన భార్య గంగామణికి నిర్భయ సేవింగ్ ఖాతాపై లక్ష రూపాయల చెక్కును బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. మధ్యతరగతి, వ్యాపార ఉద్యోగ వర్గ ప్రజలకు నామమాత్రపు చార్జీలతో రుణాలను ఇస్తున్న గాయత్రి బ్యాంక్ సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ రామోజీ లింబాద్రి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



బీమా చెక్కు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

జనం నేత సేవలు వెలకట్టలేనివి



బుద్దెరాజేశ్వర్(ఫైల్)

- బుద్దె రాజేశ్వర్ మృతిని జీర్ణించుకోలేని అభిమానులు
- మహానేతకు కొవ్వొత్తుల ర్యాలీతో నివాళులు
- 30 ఏండ్లుగా ఓటమెరుగని నేతగా రికార్డు
- అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త మాజీ ఎంపిటిసి బుద్దె రాజేశ్వర్ మంగళవారం వేకువ జామున గుండెపోటుతో తన స్వగృహం సాలురలో మృతి చెందారు. బుద్దె రాజేశ్వర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బుద్దె రాజేశ్వర్ తన 30 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ఏనాడూ ఓటమి ఎరుగని నేతగా రికార్డు సాధించి మంచి నాయకుడిగా పేరు సాధించారు. దాంతో ఆయన స్థానిక ఎన్నికల్లో ఏ అభ్యర్థిని పోటీలో నిలిపినా విజయం సాధించేవారు. అలా రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన బుద్దె రాజేశ్వర్ ఆకస్మాత్తుగా మృతి చెందడంతో ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు ఆయన మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. గత వారం క్రితం బీఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన ఇక రాజకీయాలు చాలనీ బంధు, మిత్రులతో కలిసి ఉంటానని తన సన్నిహితుల వద్ద పలుమార్లు చెపుతుండేవారు. ఆయన గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఏనాడు ఇబ్బంది పడలేదు. ఈ క్రమంలో ఒత్తిడికి గురై గుండెపోటు వచ్చిందేమోనని ఆయన సన్నిహిత మిత్రులు తెలిపారు. ఆయన అంత్యక్రియలకు రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఆయన మేనల్లుడు పవన్ చితికి నిప్పంటించి అంత్యక్రియలు పూర్తి చేశారు.

బుద్దె రాజేశ్వర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు..

బుద్దె రాజేశ్వర్ గుండెపోటుతో మృతి చెందడంతో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా హాజరై ఆయన పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. వారితో మెలిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకొని బాధపడ్డారు. మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, జడ్పీ చైర్మెన్ దాదన్నగారి విఠల్, జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు మోహన్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, మాజీ ఎంపీపీ గంగాశంకర్, గోవింద గౌడ్, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్లు శరత్, గంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మెన్ వీలర్ దేశాయ్, వైస్ చైర్మెన్ షకీల్ పాటు పలు పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు అంత్యక్రియలకు హాజరై పాల్గొన్నారు.



బుద్దెరాజేశ్వర్‌కు నివాళ్లు అర్పిస్తున్న గ్రామస్తులు, అభిమానులు

జనంనేత సేవలు వెలకట్టలేనివి..

సాలూర అభివృద్ధికి పాటుపడిన నేతగా..

బుద్దె రాజేశ్వర్ తన రాజకీయ జీవితంలో ప్రతిపక్ష నేతగా, అధికారి పార్టీ నేతగా, సొసైటీ చైర్మన్‌గా రాజకీయ జీవితం ప్రారంభించి, అనతి కాలంలోనే సర్పంచ్‌గా, ఎంపిటిసిగా గెలుపొందారు. తదనంతరం జరిగిన తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. అప్పుడే బీఆర్ఎస్ పార్టీలో చేరి ఉద్యమం తీవ్రం చేశారు. అలా ఆయన భార్య బుద్దె సావిత్రి ఎంపీటీసీగా గెలుపొంది బోధన్ ఎంపీపీగా ఆయన భార్య పదవి బాధ్యతలు చేపట్టారు. అలాగే గత ప్రభుత్వాల హయాంలో ఆయన సాలూర ఎత్తిపోతల పథకం సాధించడానికి ఎంతో కృషి చేసి విజయం సాధించారు. ఆయన పదవీ కాలంలోనే సాలురలో రెండంతస్తుల గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించారు. అలాగే సొసైటీ నూతన భవనం నిర్మించారు. టీటీడీ కళ్యాణ మండపం, అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో సాలూర మండలం ఏర్పాటు కావడానికి ఎనలేని కృషిచేసి గ్రామస్తుల కల నెరవేరేలా చేశారు. అలాగే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం(లైబ్రరీ) ఏర్పాటుకు కృషిచేసి దాని అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. ఏ పార్టీ కార్యకర్తకు ఆపద వచ్చిన ఆయన ముందుండి ఆదుకునేవారు. ఎవరికి ఇబ్బంది పెట్టని రాజకీయ నాయకుడిగా ఆయన పేరు పొంది అకాల మరణం చెందడంతో నాయకులు, కార్యకర్తలు ఆయన మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఏదేమైనా బుద్దె రాజేశ్వర్ తనదైన శైలిలో రాజకీయం ప్రారంభించి అదే స్థాయిలో గ్రామ అభివృద్ధికి పాటుపడటంతో ఆయన సేవలు మరువలేనివని గ్రామస్తులు గుర్తు చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. మంగళవారం సాయంత్రం గ్రామస్థులు, ఆయన అభిమానులు భారీ ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. త్వరలో లైబ్రరీ నిర్వహకులు ఆయన సంస్మరణ సభను నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించారు.

వన్నెల్ (బి) తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



పార్టీ కండువా వేస్తున్న ముత్యాల సునీల్‌కుమార్

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని వన్నెల్ (బి) గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాగులపల్లి భూదేవి, మాజీ ఉప సర్పంచ్ నాగులపల్లి కిషన్ బుధవారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి వారిని ముత్యాల సునీల్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవేందర్, రఘుపతి, రాజు,సంతోష్, రాజేందర్ రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 30 రోజుల జైలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఒకరికి 30రోజుల జైలుశిక్ష విధించినట్టు ఎస్సై మహేష్ తెలిపారు. నిజామాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బుధవారం శిక్ష విధించినట్టు చెప్పారు. ఎవరైనా వ్యక్తులు మద్యం తాగి వాహనం నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల చేరిక

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని 5 సంవత్సరాలు పైబడిన పిల్లలను గుర్తించి వారిని ప్రైమరీ పాఠశాలలో చేర్పించినట్టు అంగన్వాడి టీచర్లు పేర్కొన్నారు. 5 సంవత్సరాలు పైబడినవారు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్న నిబంధనల ప్రకారం వారి తల్లిదండ్రులను పిలిపించి ప్రైమరీ పాఠశాలలు వారికి ప్రవేశం ఇప్పించినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజేందర్ రావు, అంగన్వాడి టీచర్లు సురేఖ, సుజాత, రజిత, రాజ్యలక్ష్మి, పద్మ, పిల్ల తల్లులు పాల్గొన్నారు.

వైద్యులు మధు శేఖర్‌ను కలిసిన బాజిరెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ప్రముఖ వైద్యులు మధు శేఖర్ ను బుధవారం బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. నేడు బూత్‌స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని పెర్కిట్ తిరుమల గార్డెన్‌లో బీఆర్ఎస్ బూత్‌స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, విద్యాసాగర్ రావు, ఎంపీ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ తదితరులు హాజరవుతున్నట్టు తెలిపారు.



వైద్యులు మధుశేఖర్‌తో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

ఓటు హక్కుపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్‌తో బుధవారం మునిసిపల్ పరిధి లోని రాంనగర్ సిర్‌సి భవనం నందు టిఎల్‌ఎఫ్ సభ్యులు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి, మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ.. మహిళలందరు కుటుంబ సభ్యులు ఓటు వేయడం మాత్రమే కాకుండా చుటుపక్కల వాళ్ళ, కాలనీ వాళ్ళు ఎస్‌హెచ్‌జి గ్రూపుల సభ్యులు ఓటు హక్కును వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. నియోజక వర్గంలో ఓటింగ్ శాతంను గతంలో కంటే మెరుగ్గా అయ్యేట్టు చూడాలని, ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలని సూచించారు అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ భూమేశ్వర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, టిఎంసి ఉదయశ్రీ, సీసీ రాజలింగం, మహిళలు పాల్గొన్నారు.

వాలీబాల్ బహూకరణ

నవతెలంగాణ-ఆర్మూర్

క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్, సిద్దిపేట్ వారి ఆధ్వర్యంలో మండలంలోని మగ్గిడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం వాలీబాల్లు బహుకరించారు. గవర్నమెంట్ పాఠశాలలో చదివే క్రీడాకారులను ఇలా ప్రోత్సహించడం పట్ల మగ్గిడి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మధు, గ్రామ మాజీ సర్పంచ్, విడిసి సభ్యులు వర్షం వ్యక్తం చేశారు.

విజయకేతనం ఎగరేసిన సాందీపని జూనియర్ కళాశాల



నవతెలంగాణ-కామారెడ్డి

ఇంటర్మీడియట్ ఫలితాలలో సాందీపని విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని కళాశాల యజమాన్యం తెలిపింది. ఏంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను డి.రచన 467, ఏం భవాని 467, జి.అమూల్య 467, బి.జయపాల్ 466, పి.నేహా 466, పి.జస్వంత్ 465, సిహెచ్.శివ కార్తీక్ 465, ఎండి.ఉమర్ 465, తేజశ్రీ 465, వై.యశ్వంత్ 465, ఆర్.రామకృష్ణ 465, వై.తేజశ్రీ 465, మధులిని 465 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు.

బైపీసీలో 440 మార్కుల గాను మహమ్మద్ బిలాల్ 435, సరస్వత్ ఫతిమామ్ మసేరా 435, ఫాతిమా జుహార 434, ఎస్.సాయి రిశ్విత్ రెడ్డి 434, ఎం.భాగ్యలక్ష్మి 433 మార్కులను సాధించారని పేర్కొన్నారు.

సీఈసీ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను ఫర్హానా బేగం 486, ఎం.అక్షిత్‌రెడ్డి 483, జి.దివాకర్ 481 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఎంఇసిలో 500 మార్కుల గాను ఎస్.ప్రత్యూష 438, భావేష్ సింగ్ 412 మార్కులు సాధించారన్నారు.

ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను పి.చందన 991, డి.సుప్రీతా గౌడ్ 985, బి.నందు 984, వి.వైష్ణవి 984, ఎం.శ్రావ్యా 984, కె.రక్షిత 983, వి.స్ఫూర్తి 980 మార్కులను సాధించారన్నారు. బైపీసీలో 1000 మార్కులకు గాను కె.అఖిల 990 మార్కులు, జి.లావణ్య 978, పి.ప్రవల్లిక 977, ఖైరునిసా రియాజ్ ఖాన్ 970, తూబాజీన్ 962 మార్కులు సాధించారన్నారు. సీఈసీలో 1000 మార్కుల గాను సిరీన్ బేగం 969, ఏ అజయ్ కుమార్ 959, పి.లక్ష్మీనారాయణ 957 మార్కులు సాధించారన్నారు. ఎంఇసిలో 1000 మార్కులకు గాను బోరా దిశా జాయిన్ 955, సిమ్రాన్ జాజు 943 మార్కులు సాధించినట్లు యజమాన్యం పేర్కొంది.

ప్రభుత్వ కళాశాలలో మెరిసిన విద్యా కుసుమం

నవతెలంగాణ-ఆర్మూర్



ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశా లలో చదివిన విద్యార్థినులు సత్తా చాటారు. బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో గల్ఫ్ బిసి సంక్షేమ సంఘం ఎన్నారై అధ్యక్షులు బట్టు స్వామి కూతురు శ్రీజ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 222 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. జక్రాన్‌పల్లి మోడల్ కళాశాలలో చదువుతోంది. తన తల్లిదండ్రుల కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుంటానని శ్రీజ తెలిపింది.

ఎంపీకి 18 నామినేషన్లు

- రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి బుధవారం 18 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ నాల్గవ సెట్ నామినేషన్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా (బీజేపీ) అరవింద్ ధర్మపురి మూడవ సెట్ నామినేషన్, కాంగ్రెస్ అభ్యర్థిగా టి.జీవన్ రెడ్డి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థి ఆరె రాజేందర్ మూడవ సెట్ నామినేషన్ వేశారని, జి.సాయికష్ణ మూర్తి యుగ తులసి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని వివరించారు.

స్వతంత్ర అభ్యర్థులుగా కొండూరు గంగాధర్, పోతు నవీన్, దేశబోయిన లక్ష్మీనారాయణ, చెంచుల అశోక్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా మొగిలి రాజ్ కుమార్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పానుగంటి రజిత వాణి, ప్రజాసేన పార్టీ అభ్యర్థిగా పోతు నాగార్జున్ ఒక సెట్ చొప్పున, స్వతంత్ర అభ్యర్థిగా ముత్యం రఘు రెండు సెట్ల నామినేషన్లు సమర్పించారని తెలిపారు. ఆలిండియా నేషనల్ పార్టీ అభ్యర్థిగా ఎం.డీ.షాహెద్ ఖాన్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారని వివరించారు. కాగా, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు 33 మంది అభ్యర్థులు మొత్తం 62 నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.


అత్యధిక మార్కులు సాధించిన
శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల విద్యార్థులు




హారిక సాత్విక అవినాష్‌గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి

తమ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులను సాధించినట్లు శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీసీ మొదటి సంవత్సరంలో వి హరిక 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించిందని, వై హరిదీప్ ఎంపీసీలో 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించాడన్నారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో వి హరిప్రసాద్ 1000 మార్కులకు గాను 984, వై సాత్విక 1000 మార్కులకు గాను 983, కె అవినాష్ గౌడ్ 1000 మార్కులకు గాను 982 మార్కులను సాధించారన్నారు. వీరిని కళాశాల యజమాన్యం సన్మానించారు. తమ కళాశాలలోని మొదటి సంవత్సరం విద్యార్థులు 40 మంది విద్యార్థులు 450 పైగా మార్కులు సాధించారని, 120 మంది విద్యార్థులు 400పైగా మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఐదుగురు విద్యార్థులు 975 మార్కులకు పైగా సాధించారని, 50 మంది విద్యార్థులు 950 పైగా మార్కులు సాధించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.



హరిప్రసాద్



హరిదీప్

బేస్‌బాల్ విజేతగా నిలిచిన సత్యశోధక్ పాఠశాల



విజేతలుగా నిలిచిన క్రీడాకారుల జట్టు

నవతెలంగాణ-సిరికొండ

ఉస్మానియా యూనివర్సిటీ క్రీడా మైదానం హైదరాబాదులో మంగళ, బుధవారం జరిగిన హైదరాబాద్ రీజినల్ (తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కలిపి) మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎంయల్ బి) అండర్ 12 ఛాంపియన్ పోటీలలో సత్యశోధక్ పాఠశాలకు జట్టు విజేతగా నిలిచి ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు. నిజామాబాద్‌లో జరిగిన రౌండ్-1 మేజర్ లీగ్ బేస్ బాల్ కప్ ఎంపిక పోటీలలో సత్యశోధక్ పాఠశాల జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి హైదరాబాద్ రీజియన్ స్థాయికి ఎంపికైంది. రీజినల్ స్థాయిలో లీగ్ దశలో సత్యశోధక్ పాఠశాల జట్టుతో పాటు 8 జట్లు పాల్గొన్నాయి. జట్టుకు ఇండియా ఇన్చార్జ్ అమెరికాకు చెందిన డేవిడ్ పాలేస్, ఇండియా కోచ్ డాక్టర్ కృష్ణ చేతుల మీదుగా బుధవారం ట్రోఫీ మెమోంటోని అందించి అభినందించారు. జట్టులో పాఠశాలకు చెందిన పి.హేమంత్, డి.శ్రీకాంత్, కె.హర్షవర్ధన్, జి.విశాల్ డి.అన్వేష్, బి.తిరుపతి, యస్ . స్నేహిత్, కే . శ్రీకాంత్,బి.సాత్విక్, జి.ప్రదీప్, బి హర్షిత్, కె. అజయ్ ఉన్నారు. పాఠశాల పిఈటి ఉపాధ్యాయులు దండు అనిల్, బాదావత్ సంతోష్ లు కోచ్ మేనేజర్లుగా వ్యవహరించారు. జట్టు ఛాంపియన్ గా నిలవడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేస్తూ విజయానికి కృషి చేసిన పాఠశాల క్రీడాకారులను, కోచ్ మేనేజర్లకు అభినందనలు తెలిపారు. విజేతగా నిలవడం పట్ల జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్ హర్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్చంట్ గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో
ఉషోదయ విద్యార్థుల సంచలనం



నవతెలంగాణ-బోధన్

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో బుధవారం వెలువడిన ఫలితాలలో బోధన్ పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్ష ఫలితాలలో ఎంపీసీలో కదం అంకిత 993, శ్వేత 987, బైపీసీలో జుక్లె పూజ 990, కురాతులెయిన్ 989, ఫిహా రుమేసియా 969 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో ఎంపీసీలో చిక్కెల పూజిత 467, ఎండి నోమానుద్దీన్ 466, కే. అన్ను 465, గులాం ముజామిల్ 465 ఎమ్ సాయిచరణ్ 465 ఎస్ పాండు 465, బైపిసిలో సల్మా తబస్సుమ్ 436, సీఈసీలో అమీనా బేగం 491 మార్కులు సాధించి సంచలన సృష్టించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ వి.సూర్యప్రకాష్, డైరెక్టర్ వి.దుశ్యంత్ ప్రత్యేకంగా అభినందించారు.



జిమ్, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థుల కోసం జిమ్ సెంటర్ తో పాటు స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ గిరిజన శక్తి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్పోర్ట్స్ డైరెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు శ్రీను నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం స్విమ్మింగ్ పూల్, జిమ్ సెంటర్ తో పాటు క్రీడా సంబంధిత వస్తువులు,ఇండోర్ క్రీడల నిమిత్తం తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శివ నాయక్, మోహన్ నాయక్, రాము ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు